సీఎం రేవంత్ రెడ్డికి తృటిలో తప్పిన ముప్పు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెను ముప్పు తృటిలోనే తప్పింది. ఆయన ప్రయాణిస్తోన్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని పసిగట్టిన పైలెట్లు సకాలంలో విమానాన్ని అత్యవసరంగా ఎల్లారెడ్డి వద్ద దించారు. అందులో ప్రయాణిస్తోన్న వారికి ఎలాంటి ప్రమాదం తలత్తకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ ఇదే విమానంలో ఉన్నారు. పైలెట్లు చాకచక్యంగా వ్యవహరించడంతో ఎలాంటి ప్రమాదం సంభవించకుండా వారందరూ సురక్షితంగా బయటపడగలిగారు.రేవంత్ రెడ్డి నవీన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సాయంత్రం ముంబైకి వెళ్లాల్సి ఉంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. దీనికోసం ఈ ముద్దూరం 2:30 గంటకు వారు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడి నుంచి ఇండిగో విమానంలో ముంబైకి బయలుదేరాలి. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం మళ్లీ వెనక్కి వచ్చింది. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. టేకాఫ్ అయి కొద్దిసేపటికే విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలెట్లు గుర్తించడంతో.. ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చినట్లు తెలిసింది.సాంకేతిక లోపాన్ని సవరించిన తరువాత మళ్లీ ఈ విమానం ముంబైకి బయలుదేరింది. ఫలితంగా గంటన్నర పాటు ఎయిర్ పోర్ట్ లో నిలిపివేయాల్సి వచ్చింది. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఇతర కాంగ్రెస్ నేతలందరూ విమానాశ్రయంలోనే గడిపారు. లోపం సరి చేసిన తరువాత అదే విమానంలో మళ్లీ ముంబైకి బయలుదేరి వెళ్లారు.

పారదర్శక పాలనకు పెద్దపీట

● బానిసత్వం గిట్టని తెలంగాణ సమాజం ● అందుకే నిజాం పాలనపై తిరుగుబాటు
● కెసిఆర్ సైతం అదే నైజం ● రైతుబంధు కు పరిమితులు విధించాం ● ప్రగతి భవన్ ముళ్ళ కంచెను బద్దలు కొట్టాం ● మేం పాలకులం కాదు సేవకులం
● మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: నిజాం ఎన్ని అభివృద్ధి పనులు చేసినా నిరంకుశత్వ ధోరణి ప్రజల్లో తిరుగుబాటుకు కారణమైంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ సమాజం బానిసత్వాన్ని సహించదని చరిత్ర చెబుతోందన్నారు.రాచరిక పోకడలతో వారసత్వాన్ని పలాయించలేని కేసీఆర్ ప్రయత్నించి భంగపడ్డారని ఎద్దేవా చేశారు. అదివారం ఆయన హైదరాబాద్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖాసీం రిజ్వీలా తెలంగాణలో తన ఆధిపత్యం, అధికారంపై తిరుగుబాటు చేసినవారిని కేసీఆర్ అణిచివేసి ప్రయత్నం చేశారన్నారు.సచివాలయం, కాళేశ్వరం లాంటివి చూసి ప్రజల స్వేచ్ఛను హరించారని,75 ఏళ్ల తరువాత తెలంగాణ ప్రజలు పోరాడి మళ్లీ స్వేచ్ఛను తెచ్చుకున్నారన్నారు.కేసీఆర్ నయా నిజాలాల వ్యవహారించారు అని,నిజాం విధానాల నకలుగు కేసీఆర్ అమలు చేశారన్నారు.అందుకే ప్రజలు కేసీఆర్ విధానాలను వ్యతిరేకించారు.ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని చెప్పారు.వంద రోజుల ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను అందించామని,గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకెళుతున్నామన్నారు. ఇన్నాళ్లు కవులు కళాకారులను కేసీఆర్ తన గడీలో బంధించారని,దొరాల భుజకీర్తులను సాగించాలని తెలంగాణ సాంస్కృతిక చరిత్రపై దాడి చేశారన్నారు.అందుకే మా ప్రభుత్వం ఉద్యమ సూర్తిని రగిలించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం.ప్రగతి భవన్ ముళ్ళ కంచెను బద్దలు కొట్టి ప్రజలకు స్వేచ్ఛను కల్పించాం..రాష్ట్ర పరిపాలనను గాడిలోకి సచివాలయంలో అందరికీ ప్రవేశం కల్పించాం.మేం పాలకులం కాదు.. సేవకులం అని తెలిపేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం.కొద్దిమంది అధికారులతో సాగించిన పాలనకు స్వస్తి చెప్పాం.పరిపాలన పకిడీర్లకుండ చేసి పారదర్శక పాలన అందించే ప్రయత్నం చేశాం.సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకెళుతున్నాం.అరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదలను ఆదుకుంటున్నాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ పథకాలను అమలు చేస్తున్నాం.ఇప్పటి వరకు 8లక్షల కుటుంబాలు రూ.500 గ్యాస్ సిలిండర్ అందుకున్నాయి.200 యూనిట్లు ఉచిత కరెంటును అమలు చేశాం.మారీన్ ఇంటిపేరులో తప్పిన ఉన్నత మాత్రాన ఆయన పన్నీరు కాదు.టీరో బిల్ ను మేం అమలు చేస్తుంటే తెలివితేటలు ఉపయోగించి అడ్డకోణాలు చూస్తున్నారు.తులసి వనంలో కొన్ని గంజాయి మొక్కలు నాటి వెళ్లారు... అవి దుర్గంధం వెదజల్లుతున్నాయి.అలాంటి గంజాయి మొక్కలు మొక్కలను ఒక్కొక్కటిగా పీకేస్తున్నాం.రోజుకు 18గంటలు పనిచేసి మొత్తం గంజాయి మొక్కలు పీకేస్తాం.జీరో బిల్లుతో పేదలకు ఉచిత కరెంటు అందిస్తోంటే.. కొంతమంది అడ్డ తగులుతున్నారు.వాళ్ల అడ్డ తొలగించి పేదలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు చేసి తీరుతాం.మేం అప్పుల గురించి మాట్లాడితే వాళ్ల అప్పుల గురించి మాట్లాడుతున్నారు.రాష్ట్రం రూ.9లక్షల కోట్ల అప్పుల భారం ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు ఏడాదికి చెల్లించాల్సిన అప్పు రూ.6 వేల కోట్లు.కానీ ఇప్పుడు ఏడాదికి రూ.64 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితికి కేసీఆర్ తీసుకొన్నారు.ప్రతీ ఏడాది రూ.70 వేల కోట్లు అప్పుల రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి.కేంద్ర ప్రభుత్వంతో, గవర్నర్ తో సామరస్యపూర్వక విధానాలతో ముందుకెళుతున్నాం.సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకెళుతున్నాం.మీ అందరి సహకారంతో ఒక మంచి పరిపాలన అందిస్తాం.వైజ్ఞాన్ తెలంగాణే మా లక్ష్యం.గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి పేల కోట్లకు చేరింది... చట్టబద్ధగా విధానం జరిపి చర్యలు తీసుకుంటాం.బతుకమ్మను కొందరు వ్యాపార వస్తువుగా, ఆటవస్తువుగా మార్చారు.బతుకమ్మ, బోనాలు అనాదిగా తెలంగాణలో జరువుకుంటున్నవు పండుగలు.ఎవరు ఉన్నా.. ఎవరు లేకున్నా... బతుకమ్మ, బోనాల పండుగలు జరుగుతాయి.ఫ్రెబ్రే వేలలో ఉన్న ధరణిని ప్రభుత్వ సంస్థకు అప్పగించాం.ధరణి పోర్టల్ ను ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే తప్ప అసలు విషయం బయటపడదు.తప్పులకు కారణమైన వారిని ఉపేక్షించే లేదు. ఈటెలకు చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ పై కేంద్రంతో విచారణ చేయించండి.ఆర్.ఎస్. ప్రవీణ్ అంటే నాకు ఇప్పటికీ గౌరవం ఉంది.

జీసీలను బలోపేతం చేస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: జీసీ కులాలను అభివృద్ధి చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ జీసీ కులాల వారు కలిసి..రాష్ట్ర జీసీ కాళ మంత్రిచర్యలు పొన్నం ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.జీసీ వర్గాల సమస్యలపైన చర్చించడం జరిగింది. సమస్యలపై స్పందించినట్లుమంత్రి పొన్నం అతి త్వరలో మీకు కార్పొరేషన్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, పాటు జీసీ కులాల నేతలు పాల్గొనడం జరిగింది.

IIFL FINANCE

CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

బంగారు ఆభరణాల వేలం యొక్క పబ్లిక్ నోటీసు

మేము, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) డిఫాల్ట్ అయిన క్రమపద్ధతి బంగారు ఆభరణాల వేలం నిమ్మనూపుని, వారి యజమాని క్రమబద్ధీకరించం లేదా మూసివేత వేలం నోటీసులు మరియు ప్రచురించిన తేదీలలో వారి చిరునామా మరియు ఫోన్‌నంబర్ తెలియకుండా పోయిన మరియు తప్పిపోయిన వారి చిరునామా మరియు సాధారణ ప్రజలకు తెలియజేయబడుతోంది. ఈ క్రింది యిన బాగాలలో రాతపూర్వక పద్ధతి బంగారు ఆభరణాల బహిరంగ వేలం ఈ **ఆక్షన్‌హౌస్/లోన్‌టాక్ లిమిటెడ్** దాటా ఆన్‌లైన్‌లో వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ **https://egold.auctiontiger.net@ 20.03.2024, ఉదయం 10:00** నుండి నిర్వహించబడుతుంది.
పైన్నా కాలం వేళ ముందూ సోర్స్కున్న తేదీలో ఈ-వేలం నిర్వహించడానికి, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) పైన్నా తయారు చేసిన తేదీలో ఇ-వేలం నిర్వహించడానికి, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) పైన్నా తయారు చేసిన తేదీలో ఇ-వేలం నిర్వహించడానికి, IIFL ఫైనాన్స్ లిమిటెడ్ (IIFL) పైన్నా తయారు చేసిన తేదీలో ఇ-వేలం నిర్వహించడానికి వారు పేర్కొన్నారు.

LOAN ACCOUNT NUMBERS : G18789631, G19400461, G19529678, G19545832, G20007590, G21704633, G21771504, G22008774, G22338516, G22425865, G23390125, G23427300, G23743437, G24131970, G24134676, G24423316, G24438430, G24604617, G24620412, G24694572, G24699047, G24718946, G25065903, G25072463, G25135140, G25234559, G25399076, G25409780, G25511941, G25547974, G25576247, G25961445, G26116850, G26232106, G26233387, G26239361, G26239684, G26381123, G26393395, G26441828, G26445726, G26471785, G26481887, G26568666, G26588414, G26613108, G26687045, G26709760, G26744414, G26766595, G26804859, G27060160, G27067443, G27069995, G27094050, G27105158, G27146591, G27243226, G27249456, G27566849, G27615920, G27834881, G27935596, G28091393, G28599455, G28880692, G28883189, G29016218, G29414422, G29422575, G29422651, G29712410, G29751566, G30839226.

ఈ-వేలం "ఎక్కడ ఎలా ఉంటే అలాగే", "ఏరి ఎలా ఉంటే అలాగే" మరియు "ఏరి ఉంటే ఉంటే" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు IIFL నాణ్యత, సున్నితత్వం, క్యారెట్లు, బరువు లేదా వాయియమేనం నుండి ఎలాంటి ప్రాతిపత్తిలో